## యథేచ్ఛగా మట్టి తరలింపు



వేపరాల చెరువు నుండి మట్టి తరలిస్తున్న దృశ్యం

**రాయదుర్గం జనవరి 11 ప్రభాతవార్త**

రాయదుర్గం మండలం వేప రాల చెరువు నుండి స్థానిక వైసీపీ నాయకులు గత పది రోజుల నుండి యతేచ్ఛ గా మట్టి తరలిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు మట్టిని టిప్పర్ల ద్వారా కర్ణాటక సరిహద్దున మొలకమూరు బళ్లారి తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు గత పది రోజుల నుండి మట్టి తరలిస్తున్న విషయాన్ని స్థానిక అధికారులకు తెలియజేసిన వారు పట్టించుకోలేదని పేర్కొన్నారు దీంతో శనివారం రాత్రి గ్రామస్తులు మూకుమ్మడిగా వెళ్లి చెరువులో మట్టిని తరలిస్తున్న జెసిపి టిప్పర్లను అడ్డుకోవడంతో వైసీపీ నాయకులకు గ్రామస్తులకు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది దీంతో కొందరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడ చేరుకొని ఇరువర్గాల వారికి సర్ది చెప్పి పంపించేసినట్లు అయితే మట్టి తరలిస్తున్న వాహనాలను విడిచిపెట్టినట్లు వారు ఆరోపించారు దీంతో గ్రామ ప్రజలు అధికారులపై అనుమానం వ్యక్తం చేశారు అధికారులకు సంబంధం లేకుంటే గ్రామస్తులు పట్టించిన వాహనాలను ఎందుకు వదిలేసినట్లని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వేపరాల చెరువు నుండి మట్టి తరలిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

## జిపిఎల్-5 క్రికెట్ లీగ్ టోర్నీలో విజేతగా రాయల్ వారియర్స్




విజేతగా నిలిచిన క్రికెట్ జట్టు

**గుత్తి, జనవరి 11 ప్రభాతవార్త**

గుత్తి రైల్వే ఇనిస్టిట్యూట్ గ్రౌండ్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న జిపిఎల్-5 క్రికెట్ టోర్నమెంట్‌లో ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో రాయల్ వారియర్స్ జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ వారియర్స్ మరియు ఫైర్ బర్డ్స్ జట్లు పోటీపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్ జట్టు నిర్ణీత ఓవర్లలో 167 పరుగులు చేయగా, ఫైర్ బర్డ్స్ జట్టు కేవలం 80 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో రాయల్ వారియర్స్ 87 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇందులో నాగి కేవలం 27 బంతుల్లోనే 108 పరుగులు చేసి శతకం సాధించాడు. విజేతలకు జై గౌడ జిల్లా అధ్యక్షుడు బండారి లక్ష్మణ్, ఐ న్యూస్ రిపోర్టర్ శ్రీనివాసబాబులు బహుమతి ప్రదానం గావించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కోచ్‌లు మహేశ్వర్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సంఘ నేతలు, స్టేట్ డైరెక్టర్

**గోరంట్ల, జనవరి 11 ప్రభాతవార్త**

తొలితరం స్వాతంత్ర సమరయోధులు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు గోరంట్ల మండల వడ్డెర సంఘం ఆధ్వర్యంలో గోరంట్ల మేజర్ పంచాయతీ బస్టాండ్ కూడలివద్ద ఆదివారం ఘనంగా జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడానికి కృషిచేసిన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మకు వడ్డెర సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్‌కుమార్, గోరంట్ల మేజర్ సర్పంచు సరోజ నాగేనాయక్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు రవికుమార్, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, అమరనాథ్, మాజీ సర్పంచు నిడిమామిడిప్ప, బిసి సెల్ ప్రధాన కార్యదర్శ గిరిధర్‌గౌడ్. మైనార్టీ నాయకులు ఉమర్‌ఖాన్, అజంతుల్లా, శ్రీశైలం శ్రీనివాసులు, సంఘం నాయకులు రామాంజి, కమలవాండ్లపల్లి రాజు, శీనా, హనుమన్న, తదితర వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి విజ్ఞాన మార్తాన్‌కు ఫారజ్ ఎంపిక



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఫారజ్

**అనంతపురం రూరల్,జనవరి 11, ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ లలిత నగర్‌లో నివాసం ఉంటున్న పూలబాషా, ఫార్జానాల కుమారుడు ఎస్.ఎండి.ఫారజ్ శ్రీ చైతన్య స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నాడు. జనవరి 25 తేదీన విజయవాడలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి విద్యార్థి విజ్ఞాన మార్తాన్ (వివిఎం)పోటీలలో పాల్గొనడానికి అనంతపురం జిల్లా తరుపున నుండి ఫారజ్‌ను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ తబస్సుం చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఎంపిక సర్టిఫికెట్ ను అందుకోవడం జరిగినది. ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు ఫారజ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ చిరంజీవి, ఐకాన్ డీన్ సిరాజుద్దిన్ మరియు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు.

## గాలి జన్మదిన వేడుకల్లో కాపు బృందం

**డి.హిరెహాళ్ జనవరి 11 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే గాలికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

కర్ణాటక గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, రాయదుర్గం మాజీ శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి బృందం పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం కర్ణాటక బళ్లారి పట్టణంలోని గాలి స్వగృహం కు కాపు డి.హిరెహాళ్ మండలానికి చెందిన బిజెపి నాయకులు, మిత్రులతో కలిసి గాలి జన్మదిన వేడుకల్లో పాల్గొని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా కాపు మాట్లాడుతూ ఇరు రాష్ట్రాల బిజెపి నాయకుల మధ్య సమన్వయంతో పాటు సత్సంబంధాలు కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు కాపు గాలికి తెలిపారు. సరిహద్దున ఉన్న అనంతపురం జిల్లాలోని డి.హిరెహాళ్ మండలం అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కాపు గాలికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వన్నూర స్వామి, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రాళ్ల తిమ్మారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ భోజరాజ్ నాయక్, ఖాసింపీర, రాయదుర్గం మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ, వెంకటేష్‌రెడ్డి,సురేష్,సురేష్ యాదవ్, చదం తిప్పయ్యస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శన హోమం



హోమం నిర్వహిస్తున్న రామ్మూర్తి స్వామీజీ

**రాయదుర్గం జనవరి 11 ప్రభాతవార్త**

రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ విప్లమలై లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద విశ్వమాత ఆశ్రమంలో ఏర్పాటు చేసిన లక్ష్మీనారాయణ యజ్ఞ మంటపంలో ఆదివారం శ్రీ సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పురోహితులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి సపిరవారదేవతలకు ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం పుష్పాలంకరణ నైవేద్య పూజలు నిర్వహించారు అనంతరం యజ్ఞ మంటపంలో సుదర్శన హోమం గోపూజ అశ్వ పూజ నిర్వహించారు అనంతరం పూర్ణాహుతి మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు ఈ కార్యక్రమంలో రాముడు స్వామి శిష్య బృందం కృష్ణ. రాము లతోపాటు ఆలయ కమిటీ అధ్యక్షులు బి అండ్ తిప్పేస్వామి ఉపాధ్యక్షులు ధర్మన్న కార్యదర్శులు గురు రాఘవేంద్ర ప్రసాద్ కోశాధికారులు సత్యనారాయణ నరసింహులు అకౌంటెంట్ వెంకటేశులు గుర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## నాగర్జున గౌసిద్దేశ్వర స్టీల్ ఫ్యాక్టరీ వెంటనే మూసేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శులు

**రాయదుర్గం జనవరి 11 ప్రభాతవార్త**

రాయదుర్గం మండలం రాంపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన గౌసిద్దేశ్వర స్టీల్ ఫ్యాక్టరీ వెంటనే మోసివేయాలని రాయదుర్గం సిపిఐ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ మేరకు ఆదివారం రాయదుర్గంలోని సిపిఐ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాక్టరీ నుండి వచ్చే కాలుష్యం దుమ్ము దూళి తో తమ పంట పొలాలను కాపాడాలని సిపిఐ రైతు సంఘం ఆవేదన వ్యక్తం చేసినట్లు వారు పేర్కొన్నారు ఆయతు పల్లి ఐరన ఫ్యాక్టరీ కాలుష్యం నుండి 714 ఎకరాల వరకు నష్టపోతున్నట్లు వారు పేర్కొన్నారు ఈ సంఘటనపై సోమవారం రైతులతో కలిసి రాయదుర్గం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు స్వామి వై మోహన్ గురు సిద్ధ స్వామి. రాజు. ఊలెప్ప. శివన్న సుధీర్.మంజు సీనా జయన్న తిపే స్వామి.లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న

**వడ్డెర్ల కమ్యూనిటీ భవనానికి రూ 26 లక్షల మంజూరు చేయిస్తాను**




వడ్డే ఓబన్న జయంతి సభలో మాట్లాడుతున్న కాలవ

**రాయదుర్గం జనవరి 11 ప్రభాతవార్త**

తొలితరం స్వాతంత్ర సమరయోధుడు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న అని సిపాయిల తిరుగుబాటుకు ముందే ఈస్టిండియా దొరల దౌర్జన్యాల పై పోరాటం చేసిన తొలి ఆంధ్రులని రేనాటి ప్రాంతాలలో పోరాడిన భారతీయుడని అన్నారు ఆదివారం పట్టణంలోని వడ్డెర్ల వీధిలో వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వడ్డే ఓపెన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రేనాటి ప్రాంతంలో సైరా నరసింహారెడ్డి నాయకత్వంలో బ్రిటిష్ వారిపై వడ్డే ఓబన్న నిర్వహించిన పోరాట స్ఫూర్తిని ప్రభుత్వంగా చెప్పుకోవచ్చుని అన్నారు వడ్డే ఓబన్న ఆశయాలను స్ఫూర్తిని ఆ వారసులుగా మీరు ప్రతి ఒక్కరు కొనసాగించాలని సూచించారు వడ్డే కులం అభివృద్ధికి తన వంతు సహాయంగా సహకరిస్తానని కమ్యూనిటీ హాల్ కోసం 26 లక్షల రూపాయలు మంజూరు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు అనంతరం వడ్డారులు వడ్డే ఓబన్న చిత్రపటంతో ఎమ్మెల్యేను సత్కరించారు . దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన వడ్డె ఓబన్న గారి వీరత్వం, త్యాగస్ఫూర్తి యువతకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన చూపిన ధైర్యసాహసాలు, దేశభక్తి భావనలను తరతరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చేనేత డైరెక్టర్ నటకశాల హనుమంతు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, పద్మశాలి డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ కౌన్సిలర్ బండి భారతి, తదితరులు పాల్గొన్నారు.

# కమలం పార్టీకి కార్యాలయం కరువు..!!

**- పార్టీ సానుభూతిపరుడి భవనంలో కార్యక్రమాలు - కార్యాలయ నిర్మాణానికి కృషి చేయాలంటున్న కార్యకర్తలు**

**గుంతకల్లు, జనవరి 11 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కేంద్రంలో వరుసగా మూడు సార్లు అధికారం చేజిక్కించుకున్న పార్టీ. రాష్ట్రంలో కూడా కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటూ ప్రస్తుతం అధికారంలో కొనసాగుతోంది. అలాంటి పార్టీకి చాలా నియోజకవర్గాల్లో కార్యాలయాలు కరువయ్యాయి. ప్రధానంగా గుంతకల్లు నియోజకవర్గంలో పలువురు సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ కార్యాలయ నిర్మాణానికి మాత్రం కృషి చేయలేకపోతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న ఆ పార్టీ సానుభూతిపరుడి భవనంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ మమ అనిపిస్తున్నారు. ఇక్కడ ఇరుకు రోడ్డు కావడంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుంటాయి. వాహనాలు పార్కింగ్‌కు ఇబ్బందులు తప్పడం లేదు. అంతేకాకుండా ఈ భవనం రెండో అంతస్థులో ఉండటం వలన కింద ఉన్న వ్యాపారస్తులు కూడా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తోంది. సమావేశాలు, ప్రధాన విషయాలపై చర్చ, పార్టీ నిర్ణయాలు, కార్యక్రమాలకు వినియోగించే సామాగ్రి తదితర అవసరాలకు కార్యాలయం ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలాగే జిల్లా, రాష్ట్ర నాయకులు వస్తే కనీసం మీడియా సమావేశాలు, పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం సమస్యగా మారింది. అయితే ప్రధాన రాజకీయ పార్టీలైన తెలుగుదేశం, వైఎస్‌ఆర్‌సిపిలకు క్యాంపు కార్యాలయాలు ఉన్నాయి. సీపీఐ, సీపీఎం పార్టీలకు పట్టణ నడిబొడ్డున సొంత కార్యాలయాలు ఉన్నాయి. అలాగే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, బిఎస్‌పి పార్టీల నాయకులు అద్దె భవనాల్లో కార్యాలయాలు నిర్వహిస్తున్నారు. కానీ జాతీయ పార్టీ అయిన బీజేపీకి మాత్రం అద్దె కార్యాలయం కూడా లేకపోవడం గమనార్హం. స్థానిక నాయకులు, పార్టీ సానుభూతిపరులు సామాజికంగా, ఆర్థికంగా బలంగా ఉన్నా కార్యాలయ నిర్మాణానికి మాత్రం చొరవ చూపడం లేదని చర్చ నడుస్తోంది. ఇప్పటికైనా సీనియర్ నాయకులు చొరవ తీసుకుని కార్యాలయం నిర్మాణానికి కృషి చేయాలని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



వడ్డే ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

**గుంతకల్లు, జనవరి 11 ప్రభాతవార్త**

స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఇల్లూరి లక్ష్మినారాయణ భవన్‌లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ మాట్లాడుతూ 1807 జనవరి 11న కర్నూలు జిల్లా నోసం గ్రామంలో వడ్డే సుబ్బయ్య, సుబ్బమ్మ దంపతులకు ఓబన్న జన్మించారన్నారు. రేనాటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ముఖ్య సేనాధిపతిగా ఉంటూ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ విధించిన అధిక సిస్తులు, గ్రామ పెద్దల జీత బత్యాలు నిలుపుదల, కరువు, పంట నష్టాల వల్ల ప్రజల అణిచివేతను ఎదిరించిన వీరుడని కొనియాడారు. బ్రిటిష్ వారిపై గెరిల్లా తరహా దాడులు నిర్వహించి 1846-47లో జరిగిన పోరాటంలో వీరమరణం పొందాడన్నారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్, నారాయణరెడ్డి, విజయలక్ష్మి, లక్ష్మీ, సరిత పాల్గొన్నారు.

## ఘనంగా రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం



వడ్డెరలు ర్యాలీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 11 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో ఆదివారం రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 219 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్, జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడు, తెలుగు యువత అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, టిడిపి పార్టీ పట్టణ కార్యదర్శి మారుతిప్రసాద్, తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా సూర్యవంశం ఒడియ రాజుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని శాస్త్రి వర్ధంతి వేడుకలు




పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 11 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో ఆదివారం రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో మాజీ ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి 60వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానిగా ఆయన చేసిన సేవల గురించి వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుళ్లాయిబాబు, కార్యదర్శి రామ్మోహన్, ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, దేవదాస్, శామ్యూల్, నారాయణశెట్టి, లక్ష్మీ, పాల్గొన్నారు.

## తీటకల్లులో పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ

**బ్రహ్మసముద్రం జనవరి 11 ప్రభాతవార్త**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం రీ సర్వే జరిగిన తీటకల్లులో రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగిరెడ్డి అధ్యక్షతన ఆదివారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు

◄ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## పరమేశ్వరప్ప ఆశయాలను ముందుకు తీసుకెళదాం

**- 4వ వర్ధంతి కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు**



పరమేశ్వరప్ప చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

**ఉరవకొండ, జనవరి 11 ప్రభాతవార్త**

ఏపీటీఎఫ్ (ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) దివంగత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.పరమేశ్వరప్ప ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.సి.ఓబన్న, రాష్ట్ర కౌన్సిలర్ యం.శ్రీనివాసులు, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బండారు నారాయణస్వామి, ఉరవకొండ మండలశాఖ గౌరవాధ్యక్షులు ఆర్.లోకేష్, ప్రధాన కార్యదర్శి వై.భువనేశ్వరచౌదరి అన్నారు. పట్టణంలోని ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం ఎస్.పరమేశ్వరప్ప 4వ వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ 75 సంవత్సరాల చరిత్రలో పరమేశ్వరప్ప 56 సంవత్సరాలు ఏపీటీఎఫ్ కోసం పనిచేశారని రాష్ట్ర కార్యాలయ సహాయకులుగా చేరి రాష్ట్ర కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా సేవలందించారన్నారు. సంఘానికి ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నిర్భయంగా ఉండి సంఘాన్ని ఐక్యంగా ముందు నడిపారన్నారు. నిరాడంబరమైన ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ వజ్రకరూరు మండల ప్రధాన కార్యదర్శి ఎన్.ధనుంజయ, జిల్లా కౌన్సిలర్లు బి.చంద్రశేఖర్, సాకే మునిస్వామి, ఎ.కృష్ణ, కె.రాముడు, సీనియర్ నాయకులు యం.మహేశ్వరప్ప, ఎస్.సురేష్, యం.కె.నాగరాజు, ఆది రాజేష్, కిషోర్‌కుమార్, యం.సూర్యప్రకాష్, వెంకటస్వామి, యం.ఓబన్న, వాల్మీకి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

**- ఓబన్న చిత్రపటంతో వడ్డేర్ల భారీ ర్యాలీ, కేక్ కటింగ్**



వడ్డే ఓబన్న జయంతి సందర్బంగా చిత్రపటంతో జరిగిన వడ్డేర్ల భారీ ర్యాలీ

**ఉరవకొండ, జనవరి 11 ప్రభాతవార్త**

మహోన్నత స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఆదివారం ఉరవకొండ పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంవద్ద నుండి ఓబన్న చిత్రపటంను ట్రాక్టర్‌లో కొలువుదీర్చ పూజలు నిర్వహించిన అనంతరం డప్పు వాయిద్యాల నడుమ బాణాసంచా పేల్చుతూ వడ్డేర్లు పట్టణ ప్రధాన రోడ్డు గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించిన క్లాక్‌టవర్ కూడలిలోని ప్రదేశంలో చిత్రపటాన్ని ఉంచి కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్బంగా వడ్డేర్ల నాయకులు మాట్లాడుతూ 1857 తిరుగుబాటుకు పూర్వమే రేనాడు ప్రాంతంలో పాలేగాళ్ల కాలంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటీష్ వారిపై దండెత్తి భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి బ్రిటీష్ వారిని ముప్పతిప్పలు పెట్టారన్నారు. రేనాటి సూర్యచంద్రులు అనే పుస్తకంలో వడ్డే ఓబన్న గురించి చారిత్రక ఆధారాలు దొరికాయని అంతేకాక బ్రిటీష్ వారిని తన గొరిల్లా యుద్ధ ప్రావీణ్యంతో చుక్కలు చూపించిన పరాక్రమశాలి ఓబన్న అని పేర్కొన్నారు. ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండటం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేర్ల సంఘం నాయకులు సంజీవరాయుడు, లాలుస్వామి, ఈరణ్ణ, గంగరాజు, శివశంకరయ్య, మారెన్న, నెట్టికల్లు, ముష్టూరు శివ, శివరుద్ర, బాలరాజు, గోవిందు, తిమ్మప్ప, నారాయణస్వామి, దేవప్ప, రాజప్ప, తిమ్మప్ప పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఉరవకొండ, జనవరి 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని ఉల్లమాను ప్రాంతంలో ఆదివారం అనంతపురానికి చెందిన కిమ్స్ సవేరా ఆసుపత్రి సౌజన్యంతో



ఆమిద్యాలలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



బీపీ పరీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

గ్రామానికి చెందిన అజయ్ మిత్ర బృందం సహకారంతో జరిగిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. కిమ్స్ సవేరా ఆసుపత్రికి చెందిన గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఆదిశేషు, డీఎన్‌డీ డాక్టర్ రాజశేఖర్ బృందం వివిధ గుండె సంబంధ సమస్యలతో శిబిరానికి హాజరైన దాదాపు 200 మంది రోగులకు జి.ఆర్.బి.యస్, బీపీ, ఈసీజీ, ఈడీ ఏకో పరీక్షలు నిర్వహించారు. గుండె పనితీరు సరిగ్గాలేని పలువురిని శస్త్ర చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అజయ్‌తోపాటు ఆయన మిత్ర బృందం సభ్యులు అబ్దుల్, శేఖర్, నీలకంఠ, అంజి, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లను పట్టుకున్న పోలీసులు

**గుమ్మఘట్ట జనవరి 11 ప్రభాత వార్త**

మండల పరిధిలోని ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు భూపసముద్రం గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న 9 మందిలో నలుగురు వ్యక్తులు ను విచారించగా ఐదు మంది తప్పించుకున్నారు వీరి నుంచి 10100 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని గుమ్మఘట్ట ఎస్సై చిన్న రాయుడు తెలిపారు

## బంగారం చోరీ కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరం

**- క్రైమ్ బ్రాంచ్ పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు ?**
**- ఉలిక్కిపడ్డ ప్రైవేట్ బ్యాంకులు బంగారు దుకాణం యజమానులు**
**- కంబదూరులో కలకలం రేపిన దొంగ బంగారం**

**కంబదూరు, జనవరి 11 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లాలో ఇటీవల జరిగిన బంగారం చోరీ కేసుకు సంబంధించి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేపట్టారు. పోలీసులకు దొంగ చెప్పిన సమాచారం ఆధారంగా కంబదూరులో శనివారం పాగా వేసిన సత్యసాయి జిల్లా క్రైమ్ బ్రాంచ్ పోలీసులు కంబదూరు మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తితో పాటు, ఓ బంగారు దుకాణ యజమానిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ ప్రైవేట్ బ్యాంకులు, బంగారు దుకాణాల యజమానులు షాపులను మూసి వేసుకున్నారు. కంబదూరు పోలీసుల సహకారంతో సత్యసాయి జిల్లా పోలీసులు బంగారం చోరీ కేసు ఘటనలో లోతైన విచారణ చేపడుతున్నట్లు సమాచారం

07ATP11_07ATP11.qxd 11-01-2026 PM 11:34 Page 1



## నేటి యువతకు వడ్డే ఓబన్న స్ఫూర్తిదాయకం

కొత్తచెరువు జనవరి 11 ప్రభాతవార్త



వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, మాజీమంత్రి, తెదేప నాయకులు, వడ్డెర సోదరులు

తెల్ల దొరల పాలనలో అక్రమ పన్నులు వసుళ్ళకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన రేనాటి వీరుడు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు తొలి స్వతంత్ర సమర యోధులు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 219వ జయంతి నీ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలి పి శ్రీనివాసులు, ఆ సంఘం నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు కొత్త చెరువు లో వడ్డే ఓబన్న విగ్రహానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ,బీసీ సంఘాల నేతలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రేనాటి వీరుడు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర జాతి ఆరాధ్య దైవమైన వడ్డే ఓబన్న ధైర్య సాహసాలతో తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, కొత్త చెరువు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పూల శివప్రసాద్,టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, శ్రీనివాసులు,కాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ,కొత్త చెరువు మండల టీడీపీ కన్వీనర్ రామకృష్ణ ,మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, వడ్డే పాపన్న రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్, బండ్లపల్లి,రాజు, కొడ పగాని పల్లి శివ,టీడీపీ మహిళా నాయకులు మాధవి ,రాధ ,భాగ్య, ఇతర నాయకులు , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

కళ్యాణదుర్గం జనవరి 11 ప్రభాతవార్త



వడ్డీ ఓబన్నకు నివాళులర్పిస్తున్న కూటమినేతలు

పట్టణంలోని ప్రజా వేదికలో ఆదివారం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున మండల కన్వీనర్ వెంకటేశులు, వడ్డెర సంఘం నాయకులు వివిధ మండలాల నుండి వచ్చిన టిడిపి మండల కన్వీనర్లు నాయకులు పాల్గొన్నారు. సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## గురుస్వామి వెంకటేశులుకు కన్నీటి వీడ్కోలు



గురుస్వామి వెంకటేశులుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం జనవరి 11 ప్రభాతవార్త

పట్టణంలో శ్రీ అయ్యప్ప భక్తుడుగా గురుస్వామిగా సుదీర్ఘకాలం సేవలు అందించిన గురుస్వామి వెంకటేశులు అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం పట్టణంలోని వెంకటేశులు గృహంలో భౌతికకాయంపై పూలమాలలు వేసి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. టిడిపి కూటమి నాయకులు మోరేపల్లి మల్లికార్జున మండల కన్వీనర్ వెంకటేశులు గోవిందరాజులు మాజీ ఎమ్మెల్యే హనుమంతురాయ చౌదరి పట్టణంలోని పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. బంధువులు మిత్రులు వెంట నడిచి కన్నీటి వీడ్కోలు పలికారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

బత్తలపల్లి, జనవరి 11 ప్రభాతవార్త




ఆత్మహత్య చేసుకున్న ముత్యాలు శవాన్ని పరిశీలిస్తున్న పోలీసులు (ఇన్‌సెట్లో) ముత్యాలు ఫైల్ ఫోటో

ఆర్థిక ఇబ్బందులు, భార్య మరణంతో వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఉప్పర్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన కురే ముత్యాలు (49) అను వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు, రెండు నెలల క్రితం తన భార్య ఆత్మహత్య చేసుకోవడాన్ని తట్టుకోలేక బాధపడుతూ జీవితం మీద విరక్తి చెంది తమ పొలం వద్ద కానుగ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. ఆదివారం మృతుడి కుమారుడు సంజీవ రాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇదాయతుల్లా పార్థివదేహానికి నిమ్మల నివాళులు

గోరంట్ల, జనవరి 11 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న నిమ్మల కిష్టప్ప

పట్టణంలోని 4వవార్డులో సొసైటీ బ్యాంక్ వద్ద వున్న అంగడి మహ్మద్ కుమారుడు ఇదాయతుల్లా గుండె సమస్యతో మృతి చెందిన నేపథ్యంలో మాజీ ఎంపి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప వారికి నివాసానికి చేరుకుని ఇదాయతుల్లా పార్థివదేహం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, టౌన్ కన్వీనర్ కక్కల రఘునాథ్‌రెడ్డి, వార్డ్ మెంబర్ ఆగిశం నాగరాజు, అమానుల్లా, మాజీ డీలర్ రామ్మోహన్, కర్ణ సోమశేఖర్, హమానుల్లా పాల్గొన్నారు.

## పురంలో రాష్ట్ర మహిళా అధ్యక్షులుతో జిల్లా అధ్యక్షులు

గోరంట్ల, జనవరి 11 ప్రభాతవార్త

ముస్లిం సమైఖ్య వేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మక్బుల్‌జాన్‌తో ఆదివారం హిందూపూరంలోని తమ నివాసంలో జిల్లా అధ్యక్షులు శంషాద్దీన్ ప్రత్యేక సమావేశమైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా మండల మరియు నియోజకవర్గాలు జిల్లా కమిటీల గురించి ఏర్పాటు, ముస్లిం సమైక్య వేదిక బలోపేతం గురించి చర్చించడం జరిగింది. ముస్లిం సమైక్య వేదిక బలోపేతం కోసం రాష్ట్ర స్థాయి నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మక్బుల్‌జాన్ తెలపడం జరిగింది.



రాష్ట్ర అధ్యక్షులుతో జిల్లా అధ్యక్షులు

# ఈ సంక్రాంతి ఆర్టీసీకి సవాలే..!






- స్త్రీశక్తితో భారీగా పెరిగిన ఓఆర్
- పండక్కి సొంతూళ్లకు వేలాదిగా జనం.
- ఓవర్‌లోడ్‌తో బస్సు సర్వీసులు
- భయపడుతున్న డ్రైవర్లు, కండక్టర్లు

ధర్మవరంటౌన్, జనవరి 11 ప్రభాతవార్త

సంక్రాంతికి ప్రతిఏటా ఆర్టీసీ బస్సుల్లో రద్దీని చూస్తూనే ఉంటాం. అయితే ఈ సారి సంక్రాంతి మాత్రం ఆర్టీసీకి పెద్దసవాలే విసురుతోంది. కూటమిప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణం కల్పిస్తూ స్త్రీశక్తి పథకాన్ని అమలోకి తీసుకువచ్చింది. దీంతో బస్సులో ఓఆర్ శాతం భారీగా పెరిగింది. ముఖ్యంగా పల్లె ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో ప్రయాణాలు చేసే వారిసంఖ్య ఘననీయంగా పెరిగింది. ఈ క్రమంలో ఈసంక్రాంతికి ఆర్టీసీ బస్సుల్లో లక్షలాదిమంది ప్రజలు ఈ నెల 9నుంచి 18వతేదీ వరకు ప్రయాణించనున్నారు. వీరందరికి బస్సులు ఏర్పాటుచేయడం ఆర్టీసీ అధికారులకు సవాల్ గా మారింది. బారీగా పెరిగిన ఓఆర్:గత ఆగస్టు 15న స్త్రీశక్తి పథకం అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి జిల్లాలో ఆర్టీసీ బస్సులలో ఓఆర్ శాతం భారీగా పెరిగింది. ప్రధానంగా పల్లెప్రాంతాలకు నడిచే బస్సులలో గతంలో 60 నుంచి 70శాతం మధ్య ఓఆర్ ఉం దేది.స్త్రీశక్తి పథకం అమలు తరువాత 90వరకు ఓఆర్ చేరింది. ప్రస్తుతం జిల్లాలో 391 బస్సులు నడుస్తున్నాయి. అద్దె బస్సులు 119, పల్లెవెలుగు బస్సులు 196, అల్ట్రా వెలుగు 14, ఎక్స్రెస్ బస్సులు 119, రోజు తిరిగే కిలోమీటర్లు 1.48లోలు, రోజు 1.34 లక్షలమంది ప్రయాణీకులు ప్రయాణిస్తుంటారు. అయితే సంక్రాంతిపండుగకు మరో 100 అదనంగా బస్సులు ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్, బెంగళూర్, చెన్నై, విజయవాడు ప్రాంతాలకు 60 బస్సులు, జిల్లాలో 40 బస్సులను ఏర్పాటుచేసినట్టు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. సాధారణ బస్సుల్లోనే ప్రయాణీకులతో బస్సులు కిటకిటలాడుతూ కన్పిస్తున్నాయి. ఇక పండుగ రోజుల్లో ప్రయాణం ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. భయపడుతున్న సిబ్బంది: సంక్రాంతి వస్తుందంటే ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ సిబ్బందంతా భయపడుతున్నారు. సాధారణ రోజుల్లోనే స్త్రీశక్తి పథకం కింద నడుస్తున్న ఆర్టీసీ బస్సులు ఓవర్ లోడ్ తో నడుస్తుండటం, ప్రయాణీకుల రద్దీతో బస్సులు సమయం పాటించకపోవడం, బస్సులు మరమత్తులకు గురవ్వడం, ఓవర్లోడుతో బస్సులు ప్రయాణం. చేస్తుండటంతో కేఎంపీఎల్ రాకపోవడంతో అధికారులు ప్రశ్నించడం తదితర కారణాలతో ఆర్టీసీ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మామూలు రోజుల్లో ఇన్ని ఇబ్బందులు పడుతుంటే పండుగ రోజల్లో బస్సులు నపడం ఎంత కష్టమో అని సిబ్బంది భయపడుతున్నారు. రద్దీ పెరుగుతున్న క్రమంలో కొత్త బస్సులను ప్రభుత్వం జిల్లాకు కేటాయిస్తే సమస్యలు పెద్దగా ఉండవని అంటున్నారు.

## వడ్డే ఓబన్న పోరాటం నేటి యువతకు స్ఫూర్తివంతం కావాలి.



కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు

పరిగి జనవరి 11, ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండల కేంద్రంలో వైస్సార్ కూడిలి నందు స్వతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడైన వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాన్ని వడ్డే శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా వడ్డే ఓబన్నకు పూల హారం వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వడ్డే శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర సంగ్రామాన్ని పరిశీలించినట్లయితే బ్రిటిష్ వారి పాలన నుండి మాతృదేశ విముక్తి కై పోరాడి అసువులు బాసిన మహావీరుల ఎంతోమంది ఉన్నారు అటువంటి వారిలో రాయలసీమ ప్రాంతంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు ప్రవేశపెట్టిన దుర్మార్గమైన పన్ను విధానానికి వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధాలతో బ్రిటిష్ వారిని ముప్పు తిప్పులు పెట్టి బ్రిటిష్ సామ్రాజ్య పునాదుల కదిలించిన రేనాటి వీరుడు వడ్డే ఓబన్న ఈ రకంగా బ్రిటిష్ వారితో పోరాడుతూ భారతదేశ విముక్తి కై పోరాడి అసువులు బాసిన మొదటి తరం స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న, జీవితాన్నిఅతని పోరాట పాటిమను నేటి తరం స్ఫూర్తి వంతంగా తీసుకొని ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు అదేవిదంగా టీడీపీ కార్యాలయం లో నాయకులు వడ్డే ఓబన్న జయంతి ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో,మండల కన్వీనర్ ఎస్ న్ గోవిందరెడ్డి, తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, దొడ్డయ్య, వడ్డే శ్రీకాంత్,టీడీపీ మండల నాయకులు,వడ్డెర సంఘం నాయకులు , తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



హారతి ఉత్సవాలు నిర్వహిస్తున్న మహిళలు

అమరాపురం జనవరి 11 ప్రభాతవార్త

మండల పరిధిలో వీరాపురం గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 219 వ జయంతి వేడుకలను వీరాపురం వడ్డెర కుల బాంధవుల ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కటింగ్ నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు వడ్డే ఓబన్న చిత్రపటానికి హారతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు శ్రీనివాసులు, గోవిందరాజులు, గోపి, హనుమ, సుబ్బరాజు, చంద్రు, శ్రీనివాసులు మరియు వడ్డెర సోదరులు పాల్గొన్నారు. అమరాపురం వైస్ సర్పంచ్ సిద్దేశ్వర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వడ్డెర ఆరాధ్య దైవం వడ్డే ఓబన్నజయంతి వేడుకల్లో మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్నవడ్డెర సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా మారమ్మ దేవాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వడ్డే ఓవన్న జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

చిలమత్తూరు, జనవరి 11 ప్రభాతవార్త



వడ్డే ఓబన్న చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చిలమత్తూరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను గ్రంథాలయ అధికారి ఆర్.మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠకులతో కలిసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠకులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న తెల్లదొరల అణచివేతకు ఎదురొడ్డి పోరాటం సాగించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ఓబన్న జయంతిని జరుపుకోవడం చాలా సంతోషం వుందన్నారు. ఆయన దేశభక్తి, త్యాగస్ఫూర్తిని భావితరాలకు గుర్తు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆర్.మల్లికార్జున, టిడిపి నాయకులు వడ్డే కృష్ణమూర్తి, వడ్డే చంద్ర, రవి, వడ్డే హరీష్, గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయండి

గుడిబండ జనవరి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రానికి నిత్యం వేలాదిమంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తుంటారని,వారానికి రెండు సార్లు పశువుల సంత,కూరగాయల సంత జరగడంతో నిత్యం ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో వస్తుంటారని కావున ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవ తీసుకుని మండల కేంద్రంలోని బ్యాంకు సర్కిల్ లో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## తెల్లదొరల పాలనకు తొలిగర్జన వడ్డే ఓబన్న

ధర్మవరంటౌన్, జనవరి 11 ప్రభాతవార్త



వడ్డేఓబన్న విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వడ్డెర కులస్థులు

తొలిస్వతంత్ర సమరయోధుడు వడ్డేఓబన్న 219వజయంతి వేడుకలను ఆదివారం వడ్డెర కులస్థులు ఘనంగా జరువుకున్నారు. వట్టణంలోని సిరికల్చర్ కార్యాలయం ఎదుట వడ్డేఓబన్న విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... తెల్లదొరల అక్రమ పన్ను వసూళ్లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిఖ ప్రజల హక్కుల కోసం ప్రాణాలను అర్పించిన తొలిస్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగం చిరస్మరణీయమన్నారు. బ్రిటీష్ పాలనకు ముందే ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన వీరుడిగా వడ్డేఓబన్న చరిత్రలో నిలిచి పోయారన్నారు. నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, అన్యాయానికి ఎదురునిలబడే ధైర్యాన్ని యువతలో నింపుతుందని ఆయన ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెరసంఘం నాయకులు బండ్లపల్లిరాజు, దేరంగుల అంజి, పల్లెపు అనిల్, వడ్డేశీను, మంజులనరేంద్ర,పల్లెపు శివశంకర్, రవి, దేరంగుల నారాయణస్వామి, మల్లెల నారాయణస్వామి, గోగులలక్ష్మన్న, ఆలకుంట్ల పవన కుమార్, గోగులరవి, మల్లెలదివాకర్, చంద్రాయుడు, తిరపయ్య పాల్గొన్నారు.

## యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శిగా శెట్టిపి జయచంద్రారెడ్డి రెండవసారి ఎన్నిక

ధర్మవరంటౌన్, జనవరి 11 ప్రభాతవార్త



శెట్టిపి జయచంద్రారెడ్డి

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ధర్మవరంకు చెందిన శెట్టిపి జయచంద్రారెడ్డి రెండవసారి ఎన్నికయ్యారు. ఈనెల 10,11 తేదీల్లో గుంటూరు ఏసీకాలేజీలో 51వ యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో ఈయనను రెండవసారి యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శిగా ఎంపిక చేశారని శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు.ఈయన యూటీఎఫ్ కార్యకర్త నుండి మండల అధ్యక్షులు. జిల్లా కార్యదర్శి, జిల్లా గౌరవాధ్యక్షులు, ఉమ్మడిజిల్లాల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి యూటీఎఫ్ కు చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా రెండవ సారి ఎంపికయ్యారు. శెట్టిపిజయచంద్రారెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజీలేని పోరాటాన్ని యూటీఎఫ్ కొనసాగిస్తోందన్నారు. 12వపీఆర్సీకమిటిచైర్మన్ వెంటనే నియమించాలని, నియామకం ఆలస్యమైతే 29 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలన్నారు. 2011ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి దాని స్థానంలో పాతపెన్సన్ విధానాన్ని కొనసాగించాలని, ఉపాధ్యాయులను బోధనకే మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ఈయన ఎంపిక పట్ల యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శిగా రామకృష్ణనాయక్, జిల్లా కార్యదర్శి అమర్నారాయణరెడ్డి, రాష కౌన్సిలర్ మేరీ వరకుమారి, మహిళాజిల్లా కార్యదర్శి నాగేంద్రమ్మ, ధర్మవరం పట్టణ శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జింకాహరికృష్ణ, రామాంజినేయులు, రూరల్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆంజనేయులు, వెంకటకిశోర్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## బిసివి ప్రధాన కార్యదర్శి రవికుమార్‌ను పరామర్శించిన బిసివి బృందం



రవికుమార్ ను పరామర్శిస్తున్న బిసివి బృందం

పెనుకొండ జనవరి 11 (ప్రభాతవార్త)

బహుజన చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి రవికుమార్ బెంగళూరులో చేతికిశస్త్ర చికిత్స చేయించుకొని పెనుకొండ లోని తన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండడంతో ఆదివారం బహుజన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తన బృందంతో వెళ్లి రవికుమార్ ని పరామర్శించారు.ఈ సందర్భంగా రవికుమార్ కు శివరామకృష్ణ ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపి,త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక బృందం ఆనంద్, నాగార్జున, మునిమడుగు నరసింహప్ప, గొల్లపురం అంజి, తిరుపతయ్య, ఆటో లక్ష్మి నాయక్,రాజేష్, గోపాల్, రవికుమార్ పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామికి ధనుర్మాస పూజలు

ధర్మవరంటౌన్, జనవరి 11 ప్రభాతవార్త

పట్టణంలోని బ్రాహ్మణవీధిలో వెలసిన శ్రీవెన్నెముద్దలవేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున ధనుర్మాసపూజలు ప్రధానఅర్చకులు సత్యనారాయణస్వామి నిర్వహించారు.ఆలయ కమిటి సభ్యులు పంచరత్నం సుమంత్‌కుమార్ ఆధ్వర్యంలో శేషసాయి, వెంకటరమణ, సత్యనారాయణరావు, రామారావు,బ్రాహ్మణ పెద్దలు పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని పట్టువస్త్రాలు, వివిధ రకాల పూజలతోఅలంకరించి రుద్రాభిషేకం, భానువాసర, ప్రయుక్తాయం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి పూజలు చేయించారు.

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి

వైసిపి రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మిథున్ రెడ్డి

పుట్టపర్తి టౌన్ జనవరి 11 ప్రభాతవార్త

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని రాయలసీమ వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ ఎంపీ మిథున్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గణేష్ కూడలిలోని వైసిపి పార్టీ కార్యాలయంలో పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల సమన్వయకర్తతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిథున్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో పార్టీ దెబ్బ తినడానికి గల కారణాలు, అంతర్గతంగా ఉన్న విభేదాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలోనూ పార్టీ నాయకులను గుర్తించి ప్రోత్సహించాలని విభేదాలను పక్కనపెట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ, 2029 అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకెళ్లేలా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి అవిశ్రాంతంగా పార్టీ అభివృద్ధికి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇస్తామని తెలియజేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాయలసీమ ప్రయోజనాలను పూర్తిగా పక్కన పెట్టేసి ముఖ్యమంత్రి చంద్రబాబు తన వ్యక్తిగత ప్రయోజనాల కోసమే పనులు చేస్తున్నారని మిథున్ రెడ్డి మండిపడ్డారు. ఢిల్లీలో నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనం చదరపు అడుగుల వ్యయం కంటే అమరావతిలో అధిక మొత్తం ఖర్చు చేస్తున్నారని దీనిని పక్కా లెక్కలతో ప్రతిపక్ష నేతగా జగన్ ప్రశ్నిస్తే బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సిన అధికార పార్టీ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగడం మంచిది కాదన్నారు. అమరావతిలో భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలన్నదే వైసిపి డిమాండ్ అని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలోనూ వైసీపీ కార్యకర్తలే లక్ష్యంగా దాడులకు తెగబడడం, అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేయడం వంటివి చేస్తున్నారని, మా కార్యకర్తలను కాపాడుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు పని చేస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టాస్క్ పోర్స్ సభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి,శ్రీ సత్యసాయి అనంతపురం జిల్లాల అధ్యక్షులు ఉష శ్రీ చరణ్,అనంత వెంకటరామిరెడ్డి , పుట్టపర్తి సమన్వయకర్తలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి,కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి,ప్రకాష్ రెడ్డి,విశ్వేశ్వర్ రెడ్డి ,సాకే శైలజ నాథ్, వెంకట్రామి రెడ్డి,కేతిరెడ్డి పెద్దా రెడ్డి, దీపిక , మక్బుల్ బాషా, తలారి రంగయ్య, మెట్టు గోవింద్ రెడ్డి, జోనల్ కో ఆర్డినేటర్ చల్లా మధుసూదన్ రెడ్డి,రాష్ట ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు




గుడిబండ జనవరి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలో స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను వడ్డెర సంఘం నాయకుడు భీమరాజు ఆధ్వర్యంలో వడ్డెర కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చరిత్రను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్, మాజీ ఎంపిపి ఎల్కె నరసింహప్ప, ఎంపిటిసి వనజా శశిధర్, షబ్బీర్, రామచంద్ర, నాగరాజు ,మంజునాథ్, జ్యోతి,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

◄ వడ్డే ఓబన్న జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

## 13న జరిగే NREGA బచావో సంగ్రామ్ సమావేశంలో పాల్గొనండి : వెంకటేష్ హెగ్డే.

బళ్లారి జనవరి 11 ప్రభాతవార్త:




వెంకటేష్ హెగ్డే.

కేంద్ర ప్రభుత్వం విళినిబిత రద్దుకు వ్యతిరేకంగా జనవరి 13న బెంగళూరులోని ప్యాలెస్ కాంప్లెక్స్‌లోని గాయత్రి విహార్‌లో మంగళ వారం ఉదయం 11.00 గంటలకు కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డీ.రీ. శివకుమార్ నేతృత్వంలో "విళినిబిత బచావో సంగ్రామ్" పోరాటానికి తి।దిది ప్రణాళికలు రూపొందిం చింది. అందువల్ల, ఈ కార్యక్రమా నికి రాష్ట్రంలోని అన్ని బ్లాక్ అధ్యక్షులు మరి యు జిల్లా అధ్యక్షులు మరియు అన్ని ముఖ్యమైన నాయకుల సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈరోజు మీడియాతో మాట్లాడిన న్యాయవాది, రాష్ట్ర సమన్వయకర్త, ప్రచార కమిటీ మరియు రీశిదిది మీడియా ప్రతినిధి వెంకటేష్ హెగ్డే, రీశిదిది అధ్యక్షుడు మరియు ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సూచనల మేరకు, ప్రచార కమిటీ సహఅధ్యక్షులు డాక్టర్ ఎల్. హనుమంతయ్య, రాష్ట్ర ఆఫీస్ అధికారులు, ఉపాధ్యక్షులు, చీఫ్ కోఆర్డినేటర్లు, కోఆర్డినేటర్లు మరియు జిల్లా అధ్యక్షులు మరియు అన్ని ఆఫీస్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొనాలని అన్నారు.

## గాలి జనార్ధన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అవ్వారు మంజునాథ్

బళ్ళారి జనవరి 11 ప్రభాతవార్త



గాలికి శుభాకాంక్షలు తెలుపుతున్న మంజునాథ్

మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్ రెడ్డి 59వ పుట్టినరోజు సందర్భంగా బళ్లారి జిల్లా వాణిజ్య మండలి అధ్యక్షుడు అవ్వారు మంజునాథ్ బళ్లారిలోని జనార్ధన్ రెడ్డి నివాసంలో శాలువా వేసి పుష్పగుచ్ఛం అందజేసే పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మంజునాథ్ జనార్ధన్ రెడ్డికి దేవుడు మంచి ఆరోగ్యం మరియు సంపదను ప్రసాదించాలని నిండు నూరేళ్ల జీవించాలని కోరుకున్నారు.

## గవిమఠంలో మహిళలకు ముగ్గుల పోటీలు

-దేవాదాయశాఖ సహాయ కమీషనర్, మేనేజర్ కె.రాణి

ఉరవకొండ, జనవరి 11 ప్రభాతవార్త



ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానం ఆవరణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 14వ తేదీన ఉదయం 11 గంటల నుండి మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని గవిమఠం దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్ కె.రాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు, మహిళల్లో సం ప్రదాయ కళలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని ఆసక్తిగల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి మొదటి బహుమతిగా 3వేల రూపాయలు, రెండవ బహుమతిగా 2వేల రూపాయలు, మూడవ బహుమతిగా ఒక వెయ్యి రూపాయలు ప్రోత్సాహక బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని తీసుకొని ఈనెల 13వ తేదీలోగా మఠం కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సహాయ కమీషనర్ కె.రాణి సూచించారు.

